రేపు పల్స్‌పోలియో

మేడిపల్లి/మల్యాల, మార్చి 1: ఈనెల 3న నిర్వహించే పల్స్ పోలియో కేంద్రాల్లో ఐదేండ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలను తప్పనిసరిగా వేయించాలని డాక్టర్ ప్రవీణ్ చంద్ర శుక్రవారం తెలిపారు. ఉమ్మడి మేడిపల్లి మండలంలో 28 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌వో దేవన్న, సూపర్‌వైజర్ పద్మలత అంగన్‌వాడీలు, ఆశాకార్యకర్తలు పాల్గొంటారన్నారు. కాగా మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాల్లో ఈనెల 3న పల్స్ పోలియో కార్యక్రమాన్ని సమగ్రంగా నిర్వహించి వందశాతం పూర్తయ్యేలా చొరవ చూపాలని సిబ్బందికి మండల వైద్యాధికారి మౌనిక సూచించారు. ఈ సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని రైతువేదికలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

వయోధికుల సంరక్షణ చట్టంపై అవగాహన

కోరుట్ల, మార్చి 1: నిరాదరణకు గురైన వయోధికులైన తల్లిదండ్రులు సంబంధిత రెవెన్యూ డివిజన్ అధికారికి ఫిర్యాదు చేస్తే సమస్య పరిష్కారమవుతుందని, ఆర్డీవో ఇచ్చిన తీర్పును పాటించకపోతే 3 నుంచి 6 నెలల వరకు జైలు శిక్ష విధించే వీలుందని అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ వెల్లడించారు. పట్టణంలోని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కౌన్సెలింగ్ కేంద్రంలో శుక్రవారం వయోధికుల రక్షణ, పోషణ సంక్షేమ చట్టంపై వయోధికులకు అవగాహన సదస్సు నిర్వహించారు. వయోధికుల సంరక్షణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేయడం హర్షనీయమన్నారు. కోరుట్ల డివిజన్‌లో వయోవృద్ధులు తమ సమస్యలపై అసోసియేషన్ ప్రతినిధులను సంప్రదించవచ్చని సూచించారు. సమావేశంలో అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు, కౌన్సెలింగ్ అధికారి హన్మంతరెడ్డి, ప్రధాన కార్యదర్శి విశ్వనాథం, కోరుట్ల, మెట్‌పల్లి డివిజన్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

విశ్వాసం పెంపొందించుకోవడానికే ధ్యానం

ధ్యానం చేస్తున్న మెట్‌పల్లి గురుకుల పాఠశాల విద్యార్థులు

మారుతీనగర్, మార్చి 1: ప్రతి ఒక్కరూ నమ్మకం, విశ్వాసం పెంపొందించుకోవడానికి ధ్యానం ఎంతో మేలు చేస్తుందని శ్రీ సాయి దత్త పిరమిడ్ సేవాదళ్ కేంద్రం మండలి కన్వీనర్ నారోజు రమాదేవి పేర్కొన్నారు. శుక్రవారం మెట్‌పల్లిలోని గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ధ్యానంపై పిరమిడ్ సభ్యులతో అవగాహన కల్పించారు. ఆసక్తి గల విద్యార్థులకు శ్వాస విజ్ఞాన జ్యోతి పుస్తకాలను ఉచితంగా అందజేస్తూ చదువుపై ఆసక్తిని పెంచడానికి కృషి చేస్తున్నారు. విద్యార్థులకు ఉదయం, సాయంత్రం ధ్యానం సాధన చేయించడంపై తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ పిరమిడ్ సభ్యులు రేణుక, రజిత, విజయ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

పెగడపల్లి, మార్చి 1: మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం కల్యాణలక్ష్మి చెక్కులను తహసీల్దార్ శ్రీనివాస్ పంపిణీ చేశారు. మండలానికి చెందిన 112 మందికి చెక్కులు మంజూరు కాగా, వాటిని లబ్ధిదారులకు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీటీ రాజశేఖర్, ఎంపీవో మహేందర్, సూపరింటెండెంట్లు చక్రధర్, ఆంజనేయులు, ఆర్ఐ శ్రీనివాస్, ఎంపీటీసీ విజయలక్ష్మి, అంజయ్య, నాయకులు రాములుగౌడ్, శ్రీనివాస్, మహేందర్‌రెడ్డి, తిరుపతి, రాజేందర్ ఉన్నారు.

దివ్యాంగుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి

● ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

ధర్మపురి, మార్చి 1: దివ్యాంగుల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ధర్మపురి మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో దివ్యాంగులకు ఆర్థిక పునరావాస పథకం కింద 86 మంది లబ్ధిదారులకు వందశాతం సబ్సిడీ రుణాల చెక్కులను అందజేశారు. 86 మంది దివ్యాంగుల్లో 81 మందికి రూ.50వేల చొప్పున, ఐదుగురికి రూ.లక్ష చొప్పున మొత్తం రూ.45లక్షల 50వేల విలువ గలిగిన 100 శాతం సబ్సిడీ రుణాల చెక్కులను అందజేశారు. అలాగే 120 మంది లబ్ధిదారులకు రూ.1,20,13,920 విలువ గలిగిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దివ్యాంగులకు వందశాతం సబ్సిడీపై అందజేసిన రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి వాణిశ్రీ, జడ్పీటీసీ బత్తిని అరుణ, మున్సిపల్ చైర్పర్సన్ సంగి సత్తెమ్మ, తహసీల్దార్ కృష్ణచైతన్య, కౌన్సిలర్లు, నాయకులు ఉన్నారు.

కల్యాణ లక్ష్మి చెక్కును అందజేస్తున్న ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్

ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

ఆర్ఎంపీ, పీఎంపీ సమస్యల పరిష్కారానికి కృషి

జగిత్యాల, మార్చి 1: ఆర్ఎంపీ, పీఎంపీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో జగిత్యాల అర్బన్ రూరల్ మండలం ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గసభ్యులు ఎమ్మెల్యేను కలిశారు. నూతన కార్యవర్గాన్ని ఎమ్మెల్యే అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆర్ఎంపీ, పీఎంపీ సంఘం భవనానికి 10 గుంటల స్థలం కేటాయించామన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు జ్ఞానేశ్వర్, ఉపాధ్యక్షుడు గణేశ్, కార్యదర్శి మహేందర్, కోశాధికారి శ్రీనివాసరావు, లీగల్ అడ్వైజర్ గోపి, కార్యవర్గ సభ్యులు మోహన్, రాజేశ్, రాజారాం, అబ్దుల్లా, భూమరాజు, గంగాధర్ పాల్గొన్నారు. కాగా పెద్దపల్లి జిల్లా మహదేవ్‌పూర్ మండలం కాళేశ్వరంలో కొలువైన కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, జడ్పీ చైర్పర్సన్ దావ వసంత, లోక బాపురెడ్డి దర్శించుకుని అభిషేకం నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు శేష వస్త్రాలతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ భూమయ్య, మున్సిపల్ వైస్‌చైర్మన్ శ్రీనివాస్, కౌన్సిలర్ శివకేసరి బాబు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగేశ్వర్‌రావు, నాయకులు సమిండ్ల శ్రీనివాస్, మహేందర్ ఉన్నారు.

మీ సేవా కేంద్రాలకు దరఖాస్తుల ఆహ్వానం

జగిత్యాల, మార్చి 1: జిల్లాలో నూతనంగా మీ సేవా కేంద్రాల ఏర్పాటుకు అర్హులైన ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 14 మండలాల పరిధిలో 20 కొత్త మీ సేవా కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. జిల్లా అధికారిక వెబ్‌సైట్ https://www.jagtial.telangana.gov.in నుంచి దరఖాస్తు ఫారాలను డౌన్‌లోడ్ చేసుకొని సమర్పించాలని సూచించారు. తనిఖీలో అనుమతించబడిన అభ్యర్థులకు మాత్రమే తదుపరి పరీక్షకు అర్హత ఇవ్వనున్నామని వివరించారు. పరీక్షా విధానంలో ఐటీ (70 మార్కులు) నైపుణ్యాలను అంచనా వేయడానికి రాత పరీక్ష, ఇంటర్వ్యూ(30మార్కులతో) కూడా నిర్వహిస్తామని కలెక్టర్ వివరించారు.

మేడిగడ్డను సందర్శించిన బీఆర్ఎస్ నాయకులు

మేడిగడ్డ బ్యారేజీ వద్ద నేతలు

కథలాపూర్, మార్చి 1: మేడిగడ్డ బ్యారేజీని సందర్శించేందుకు కథలాపూర్ మండలానికి చెందిన మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం తరలి వెళ్లారు. బ్యారేజీలో పిల్లర్లను పరిశీలించారు. బీఆర్ఎస్ ఉన్నతస్థాయి సమావేశంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ నాగం భూమయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ నాగేశ్వర్‌రావు, బద్దం మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

సారంగాపూర్/మెట్‌పల్లి రూరల్/కోరుట్ల రూరల్/జగిత్యాల, మార్చి 1: బీర్‌పూర్ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో గురువారం సాయంత్రం రథోత్సవంతో బ్రహ్మోత్సవాలు ముగిశాయి. దీంతో శుక్రవారం భక్తులు స్వామివారిని దర్శించుకొని, గుట్టకింద వంటలు చేసుకుని వనభోజనాలు చేశారు. శుక్రవారం రాత్రి ఆలయంలో స్వామి వారికి ఏకాంతోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ రమేశ్, ఈవో శ్రీనివాస్, ఆలయ చైర్మన్ సాప్రూట్ గౌడ్, అర్చకులు పాల్గొన్నారు. కాగా ఆలయ హుండీని శనివారం లెక్కిస్తామని ఈవో తెలిపారు. మెట్‌పల్లి రూరల్ మండలం బండలింగాపూర్‌లో నూతనంగా నిర్మించిన సీతారామాంజనేయస్వామి ఆలయ ప్రతిష్ఠాపన శుక్రవారం ఘనంగా జరిగింది. ఉదయం సీత, రామ, లక్ష్మణ, ఆంజనేయ స్వామి యంత్రమూర్తుల ప్రతిష్ఠాపన చేశారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి సీతారాముల శాంతి కల్యాణం జరిపారు. కోరుట్ల రూరల్ మండలంలోని మాదాపూర్‌లో నూతన విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ నిర్వహించారు. ఈ మేరకు సీతారాముల నూతన విగ్రహాలను శోభాయాత్రగా ఆలయానికి తీసుకొచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని పురాణిపేటలోని లోకమాత పోచమ్మ తల్లిని ఆర్డీవో నర్సింహమూర్తి దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రేచపల్లిలో పెద్దమ్మతల్లి బోనాల్లో భాగంగా పట్నాలు వేశారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, యూట్యూబర్ శ్రీ, ముదిరాజ్ సంఘ నాయకులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. పెంబట్లలోని దుబ్బ రాజేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి జాతర బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై శనివారం ఆలయ ఆవరణలో విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఈవో వడ్లూరి అనూష శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 6నుంచి 11వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

మెట్‌పల్లి రూరల్: ఆలయంలో కొలువుదీరిన సీత, రామ, లక్ష్మణ, ఆంజనేయ స్వామి యంత్రమూర్తులు

ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలి

● కలెక్టర్లతో సీఎస్ వీడియో కాన్ఫరెన్స్

జగిత్యాల, మార్చి 1: ప్రశాంత వాతావరణంలో కట్టుదిట్టంగా పబ్లిక్ పరీక్షలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులకు సూచించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి డీజీపీ, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి ఇంటర్, పదో తరగతి పరీక్షల నిర్వహణ, ప్రజాపాలన, సేవా కేంద్రాల ఏర్పాటుపై కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. సమీకృత కలెక్టరేట్ నుంచి కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ.. పరీక్షా కేంద్రాల లోపలికి సెల్‌ఫోన్ అనుమతించ వద్దన్నారు. అవసరమైన రూట్లలో బస్సు సర్వీసులు నడపాలన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో, మున్సిపాలిటీలో అవసరమైన మేర ప్రజాపాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ఒత్తిడికి లోనయ్యే విద్యార్థులు 14416 టోల్‌ఫ్రీకి ఫోన్ చేసి మానసిక వైద్యుల సలహాలను తీసుకోవాలన్నారు. సమావేశంలో డీఈవో జగన్మోహన్‌రెడ్డి, డీఐఈవో నారాయణ, జడ్పీ సీఈవో గౌతం రెడ్డి పాల్గొన్నారు.

నేడు రైతులకు అవగాహన

మేడిపల్లి, మార్చి 1: వల్లంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో శనివారం సాగు, డ్రోన్, ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు వల్లంపల్లి సింగిల్ విండో చైర్మన్ మెన్నేని రవీందర్‌రావు శుక్రవారం తెలిపారు. వ్యవసాయ శాఖ జిల్లా అధికారి బొంగరాల వాణి, డీసీవో సత్యనారాయణ, ఏడీఏ కల్పన, శాస్త్రవేత్తలు రవికుమార్, బలరాం, ఏవో త్రివేదిక పాల్గొంటారన్నారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

6నమండల సమావేశం

జగిత్యాల రూరల్, మార్చి 1: జగిత్యాల రూరల్ మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ మహేశ్ అధ్యక్షతన ఈనెల 6న మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రమాదేవి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సమావేశానికి మండల సభ్యులు సకాలంలో హాజరుకావాలన్నారు. అధికారులు పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరుకావాలని కోరారు.

రాజన్న ఆలయానికి విరాళం

పెగడపల్లి, మార్చి 1: మండల కేంద్రంలోని స్వయంభూ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయానికి వెంగళాయిపేటకు చెందిన చెట్ల కిషన్ రూ.10,116 విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కిషన్‌ను ఆలయ కమిటీ సన్మానించింది.

పీఈటీకి ఘన సన్మానం

కోరుట్ల, మార్చి 1: పట్టణంలోని లిటిల్ జీనియస్ పాఠశాలలో పీఈటీగా విధులు నిర్వహిస్తున్న సంగ మహేశ్‌కు శుక్రవారం పాఠశాల నిర్వాహకులు అభినందనలు తెలిపారు. ఇటీవల కరీంనగర్‌లో జరిగిన 9వ తెలంగాణ బెటాలియన్ పిప్పింగ్ సెర్మనీలో ఎన్‌సీసీలో ఉత్తమ సేవలకు గానూ మహేశ్‌ను స్టార్ బిరుదుతో అధికారులు డేనియల్ లాడ్జ్, కపిల్, కరంగ్ జ్యోతి సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బండి మహదేవ్, ప్రిన్సిపాల్ రాధాకృష్ణ, డైరెక్టర్ రాజు, చీఫ్ అడ్వైజర్ శంకర్, ప్రైమరీ ప్రిన్సిపాల్ వినోద పాల్గొన్నారు.

ధరణి దరఖాస్తుల పరిశీలన

ఇబ్రహీంపట్నం/మల్లాపూర్, మార్చి 1: ధరణిలో ఉన్న భూములకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను శుక్రవారం ఇబ్రహీంపట్నంలోని తహసీల్దార్ కార్యాలయంలో మెట్‌పల్లి ఆర్డీవో శ్రీనివాస్, మల్లాపూర్‌లోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వీర్‌సింగ్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు భూ సమస్యల పరిష్కారం కోసం ధరణిలో చేసుకున్న దరఖాస్తులను త్వరగా పరిష్కరిస్తామన్నారు.

సాగు నీటిని అందిస్తాం

ఇబ్రహీంపట్నం, మార్చి 1: నియోజకవర్గానికి పక్కనే ఆనుకుని ప్రవహిస్తున్న గోదావరి నది నీటిని సాగుకు అందిస్తామని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని వేములకుర్తి, మూలరాంపూర్‌లోని సదర్‌మట్‌ను సందర్శించారు. కార్యక్రమంలో మహేందర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, రాజేందర్, రమేశ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక

కొడిమ్యాల, మార్చి 1: మండల కేంద్రంలో శుక్రవారం రజక సంఘం పట్టణ కార్యవర్గాన్ని సంఘ సభ్యులందరు కలిసి ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పొన్నం లక్ష్మణ్, ఉపాధ్యక్షుడిగా కాసారపు శంకర్, కోశాధికారిగా మర్రిపెల్లి శంకర్‌ను ఎన్నుకున్నారు.

అగ్గి తెగులు నివారణకు చర్యలు

కొడిమ్యాల, మార్చి 1: వరిలో ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో అగ్గి తెగులు వచ్చే అవకాశం ఉందని, నివారణకు రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి పర్లపల్లి జ్యోతి సూచించారు. మండలంలోని కొడిమ్యాల గ్రామంలో పంట పొలాలను పరిశీలించారు.

డిగ్రీ కళాశాలల యాజమాన్య కార్యవర్గం ఎన్నిక

నూతన కార్యవర్గం

జగిత్యాల, మార్చి 1: తెలంగాణ డిగ్రీ, పీజీ కళాశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం శుక్రవారం హైదరాబాద్‌లో ఏర్పాటైంది. అధ్యక్షుడిగా బొజ్జ సూర్యనారాయణరెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులుగా శ్రీధర్‌రావు, పరమేశ్, ఉపాధ్యక్షులుగా నారాయణగౌడ్, రవీంద్రనాథ్, ప్రధాన కార్యదర్శిగా యాద రామకృష్ణ, కోశాధికారిగా శంకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా భాస్కర్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పూర్వ అధ్యక్షులు ప్రకాష్, గింజల రమణారెడ్డి, సుందర్ రాజ్, కార్యదర్శులు హరిస్మరణరెడ్డి, విజయ భాస్కర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల కార్యవర్గ ప్రతినిధులు పాల్గొన్నారు. నూతన కార్యవర్గానికి సుప్మా(శాతవాహన యూనివర్సిటీ ప్రైవేట్ కళాశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్) అభినందనలు తెలియజేసింది. రాష్ట్ర ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ నూతన కార్యవర్గానికి, రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన ఆర్‌కే, ఎన్ఎస్‌వీ విద్యాసంస్థల చైర్మన్ యాద రామకృష్ణకు సుప్మా అధ్యక్షుడు మాదారపు వెంకటేశ్వర్లు, ప్రధానకార్యదర్శి శ్రీపాద నరేశ్, కోశాధికారి శేఖర్ అభినందనలు తెలియజేశారు.

ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నాం

● విలేకరులతో పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

జగిత్యాల, మార్చి 1(నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నదని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. ఉచిత బస్సు రవాణా నూరుశాతం విజయవంతమైందని, ఆర్టీసీ సైతం ఆర్థిక స్వావలంబనను సాధించే దిశగా అడుగులు వేస్తున్నదని వివరించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో బుధవారం విలేకరులతో మాట్లాడారు. బీజేపీ ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి పది రూపాయల బస్సు టికెట్ కోసం ఆడబిడ్డలు ఆత్మగౌరవాన్ని తాకట్టుపెట్టవద్దని వ్యాఖ్యానించడం సరికాదన్నారు. ఆడ బిడ్డలను గౌరవించడం హిందూ సంప్రదాయమని. ఆడబిడ్డలను గౌరవించడం నేర్చుకోవాలని హితవు పలికారు. తెలుపు రేషన్ కార్డు ఉన్న వారు ఎవరైనా ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకొని పక్షంలో వారు మున్సిపల్ కార్యాలయాలు లేదా మండల పరిషత్ కార్యాలయం ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, వారం రోజుల్లో వారికి సైతం ఉచిత విద్యుత్ పథకం వర్తింపజేస్తామన్నారు. అద్దె ఇండ్లలో ఉన్న వారికి సైతం ఉచిత విద్యుత్ వర్తిస్తుందన్నారు. కొత్త రేషన్ కార్డులను రెండు మూడు నెలల్లో అందజేస్తామని చెప్పారు. రెండు వందల యూనిట్ల లోపు విద్యుత్ వినియోగం ఉన్న వారికి మాత్రమే ఉచిత విద్యుత్ పథకం వస్తుందని, ఆపై విద్యుత్ వినియోగిస్తే మొత్తం బిల్లు చెల్లించాల్సిందేనని స్పష్టం చేశారు. సిలిండర్ ధర ఎంత ఉన్నప్పటికీ వినియోగదారుడికి రూ.500కే అందిస్తామన్నారు. శుక్రవారం నాటికి కాంగ్రెస్ సర్కారు మూడు గ్యారంటీలు అమలు చేసిందని, మిగిలినవి సైతం త్వరలోనే పూర్తి చేస్తుందన్నారు. ఇండ్ల నిర్మాణాలకు సంబంధించిన విషయంలో వారం రోజుల్లో నిబంధనలపై ప్రకటన చేస్తామన్నారు.

శానిటరీ షాప్‌లో షార్ట్ సర్క్యూట్

జగిత్యాల కలెక్టరేట్, మార్చి 1: జిల్లా కేంద్రంలోని ఓ శానిటరీ షాప్‌లో షార్ట్ సర్క్యూట్‌తో సామగ్రి కాలి బూడిదైంది. పట్టణంలోని బైపాస్ రోడ్డులో గల గొల్లపెల్లి చౌరస్తా సమీపంలో గల ఓ శానిటరీ ఏజెన్సీలోంచి పొగలు రావడాన్ని గమనించిన స్థానికులు దుకాణ యజమానికి సమాచారం అందించారు. ఆయన ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలార్పారు. షార్ట్ సర్క్యూట్ వల్లే మంటలు వ్యాపించాయని ఫైర్ సిబ్బంది తెలిపారు. అగ్నిప్రమాదం వల్ల రూ. 4లక్షల విలువైన సామగ్రి బూడిదైనట్లు తెలిపారు.

మెరిసిన పేదింటి బిడ్డలు

● ఒక్కొక్కరికి మూడు, నాలుగు ఉద్యోగాలు

మూడు కొలువులు సాధించిన బోగె అశోక్, రమణారెడ్డి

మెట్‌పల్లి రూరల్/సారంగాపూర్/కొడిమ్యాల, మార్చి 1: పట్టుదల ఉంటే సాధించలేనిదేమీ లేదని నిరూపించారు జగిత్యాల జిల్లా యువతీ యువకులు. ఒక్క ఉద్యోగం సాధించేందుకే కష్టపడుతున్న ఈ రోజుల్లో ఈ పేదింటి బిడ్డలు రెండు, మూడు, నాలుగు కొలువులు సాధించారు. వివరాల్లోకి వెళ్తే.. మెట్‌పల్లి మండలం కోనరావుపేటకు చెందిన బోగె అశోక్ మూడు ఉద్యోగాలు సాధించాడు. అశోక్‌ది పేద కుటుంబం. ఇంజినీరింగ్ చదువును మధ్యలోనే ఆపేసి కోనరావుపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యా వలంటీర్‌గా పనిచేశాడు. ఇటు వలంటీర్‌గా పనిచేస్తూనే డిగ్రీ పూర్తిచేశాడు. అనంతరం ప్రైవేటు స్కూళ్లలో టీచర్‌గా చేస్తూనే డిగ్రీ, పీజీ, తెలుగు పండిత్ శిక్షణ పూర్తిచేయడంతో పాటు టెట్, సెట్‌లలో అర్హత సాధించినప్పటికీ స్వల్ప మార్కులతో ఉద్యోగం పొందలేకపోయాడు. ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన ఉద్యోగ ఫలితాల్లో సత్తాచాటాడు. గురుకుల విద్యాలయ టీజీటీ, పీజీటీ, జూనియర్ లెక్చరర్ కొలువులు సాధించాడు. సారంగాపూర్ మండలం పెంబట్లకు చెందిన చిలుకం మహేశ్ ప్రభుత్వ కొలువుల ఫలితాల్లో సత్తాచాటాడు. గురుకుల పాఠశాల ఉపాధ్యాయుడి, జూనియర్ లెక్చరర్‌గా ఎంపికయ్యాడు. అలాగే బీర్‌పూర్ మండలం నర్సింహులపల్లి గ్రామానికి చెందిన అనీష్ గురుకుల పీజీటీ పరీక్షలో గణిత ఉపాధ్యాయుడిగా, అలాగే జూనియర్, డిగ్రీ కళాశాల లెక్చరర్‌గా ఎంపికై పలువురుకి ఆదర్శంగా నిలిచారు. కొడిమ్యాల మండలం చెప్యాలకు చెందిన నోముల రాజిరెడ్డి-వినోద దంపతుల చిన్న కుమారుడు రమణారెడ్డి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాడు. కరీంనగర్‌లో ఓ ప్రైవేట్ స్కూల్ టీచర్‌గా విధులు నిర్వహిస్తున్న రమణారెడ్డి 2024 ఫిబ్రవరి 13న స్కూల్ లైబ్రరీయన్, పీజీటీ ఇంగ్లిష్ ఉపాధ్యాయుడిగా ప్రభుత్వ ఉద్యోగం సాధించాడు. కాగా ఫిబ్రవరి 29న జేఎల్‌కు ఎంపికైనట్లు ప్రభుత్వం వైబ్‌సైట్‌లో పలితాలు విడుదల చేసింది. ఒకే నెలలో మూడు ఉద్యోగాలకు ఎంపిక కావడంపై గ్రామస్తులు రమణారెడ్డిని అభినందించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

PLOT FOR SALE

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720.
NT-313892

FLAT FOR SALE

★ప్రజ్ఞాపూర్ కరీంనగర్ హైవే ప్రక్కన తక్కువ బడ్జెట్‌లో Luxury అపార్ట్‌మెంట్‌లో Flats కలవు. Sft. 1010, బ్యాంకు లోన్ కలదు. రెడీ టు ఆక్యుపై. Ph: 9396910449.
NT-536

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

పసుపు @ 14,001

మెట్‌పల్లి, మార్చి 1: మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో పసుపు కొనుగోళ్ల ప్రక్రియ జోరుగా సాగుతున్నది. శుక్రవారం ధరలు ఆశాజనకంగా పలికాయి. క్వింటాల్ పసుపు కాడికి గరిష్ఠంగా రూ. 14,001, కనిష్ఠంగా రూ.5,008, పసుపు గోళకు గరిష్ఠంగా రూ.